# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 152 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 01 మే 2026 | పేజీలు : 4




## విద్యార్థుల ప్రతిభే ప్రామాణికం

- జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా


3



## వావ్.. 'ఝ'నగామ కలెక్టరేట్..

'ఇంటిని చూసి.. ఇల్లాలిని చూడు..' అంటే ఒక ఇల్లు ఎంత శుభ్రంగా, పద్ధతిగా ఉంటే ఆ ఇంటి యజమానిరాలి సామర్థ్యం, ఓర్పు, బాధ్యత అంత బాగున్నాయనేది దాని అర్థం. జనగామ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కూడా ఇదే ఒరవడితో ముందుకు సాగుతున్నారా అంటే.. అనువు అనే అనుకోవాలి. ఆయన ఇక్కడ బాధ్యతలు చేపట్టాక కలెక్టరేట్లో పాలన పరంగానే కాదు.. పరిసరాల్లోనూ.. పరిశుభ్రతలో ఎంతో మార్పులు వస్తున్నాయి. మొన్నటి వరకు పిచ్చి మొక్కలతో నిండి ఉన్న ప్రాంగణాన్ని, పార్కింగ్ అడ్డాగా ఉన్న కలెక్టరేట్ సెల్లార్‌ను కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి క్లీన్ అండ్ గ్రీన్ చేయించారు. దీంతో కలెక్టరేట్ ను చూసిన వారంతా.. వావ్.. 'ఝ'నగామ కలెక్టరేట్ అంటున్నారు. - మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి





## అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు

- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

3






# కిస్సా కుర్సీ కా..!

## వీళ్లు వేసుడు.. వాళ్లు తీసుడు..

2

- మున్సిపల్ మీటింగ్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- వైస్ చైర్మన్ సీటు కోసం రగడ.. గందరగోళం మధ్యలో సభ వాయిదా
- పోడియం ముందు బైఠాయించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు
- గందరగోళంగా జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

జనగామ మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం గందరగోళం, ఉద్రిక్తతల మధ్య వాయిదా పడింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కౌన్సిల్ సభ్యులు 'కుర్చీ' కోసం కుస్తీకి దిగడంపై జనం ముక్కున వేలేసుకుంటున్నారు.
- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి







# కిస్సా కుర్సీ కా..!



## వీళ్లే వేసుడు.. వాళ్లు తీసుడు..

- మున్సిపల్ మీటింగ్‌లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్
- వైస్ చైర్మన్ సీటు కోసం రగడ.. గందరగోళం మధ్యలో సభ వాయిదా
- పోడియం ముందు బైఠాయించిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు
- గందరగోళంగా జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశం

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** జనగామ మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం గందరగోళం, ఉద్రిక్తతల మధ్య వాయిదా పడింది. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కౌన్సిల్ సభ్యులు 'కుర్చీ' కోసం కుస్తీకి దిగడంపై జనం ముక్కున వేలేసుకుంటున్నారు.

### అసలేం జరిగింది..?

జనగామ మున్సిపాలిటీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత పూర్తిస్థాయి ఎజెండా అంశాలతో తొలిసారిగా నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి దాపుపు కౌన్సిల్ సభ్యులు అందరూ హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే వైస్ చైర్మన్ భూష పర్వతాలుకు పోడియంపై కుర్చీ వేయాలంటూ బీఆర్ఎస్ కౌన్సిలర్లు పట్టుబట్టారు. ఒక దశలో వారే స్వయంగా వేదికపై కుర్చీ ఏర్పాటు చేసి కూర్చోబెట్టారు. దానిని కాంగ్రెస్ కౌన్సిలర్లు అడ్డగించారు. దీంతో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి 'వైస్ చైర్మన్‌కు పోడియంపై కుర్చీ ఉండాలనే రూల్ ఏమీ లేదు..' అని స్పష్టం చేశారు. 'మరి వేయ వద్దనే రూల్ ఎక్కడైనా ఉందా.. చూపాలి..' అని బీఆర్ఎస్ సభ్యులు పట్టు బట్టారు. ఇరు వర్గాల మధ్య వాదనలు ఎక్కువై పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని శాంతిపజేశారు. పోడియంపై నుంచి పర్వతాలును కిందకు దింపడంతో బీఆర్ఎస్ సభ్యులు పోడియం ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

### ఎజెండా అంశాలు గాలికి..

మున్సిపల్ పాలకవర్గం ఏర్పడిన తర్వాత పూర్తిస్థాయి ఎజెండాతో నిర్వహిస్తున్న తొలి సమావేశం ఇది. 54 ఎజెండా అంశాలతో మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి శ్రీనివాస్ అధ్యక్షతన మొదలైన సమావేశంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు కుర్చీ కోసం గందరగోళం సృష్టించడంతో సభ అర్థాంతరంగా వాయిదా పడింది. ఫిబ్రవరిలో పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేయగా.. మార్చిలో బడ్జెట్ సమావేశం నిర్వహించారు. ఇక పూర్తి స్థాయి ఎజెండాతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రెండు సమావేశాల్లో ప్రజా సమస్యల కోసం కాకుండా కుర్చీ కోసం కొట్లాటలతోనే సరిపోయింది. పట్టణంలోని చాలా వార్డుల్లో తాగునీరు, డ్రైనేజీ, రోడ్ల వంటి ఎన్నో సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయి. వాటిని పరిష్కరించాల్సిన కౌన్సిల్ సభ్యులు 'కుర్చీ' కోసం ఇలా కొట్లడుకోవడంతో 'తాము ఓట్లు వేసి గెలిపించింది ఇలాంటి వారినా..' అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేశారు.








## మున్సిపల్ మీటింగ్‌లో సీపీఎం కౌన్సిలర్ వాకౌట్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశం రసాభాసగా మారింది. ప్రజా సమస్యల చర్చను పక్కనపెట్టి, కూర్చునే సీట్ల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు పరస్పరం గొడవకు దిగడంపై సీపీఎం కౌన్సిలర్ జ్యోతి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధుల తీరును ఖండిస్తూ ఆమె సమావేశం మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. ఇరు పార్టీల కౌన్సిలర్లు సమస్యల పరిష్కారం కంటే స్వప్రయోజనాలకే ప్రాధాన్యమివ్వడం శోచనీయమని ఈ సందర్భంగా ఆమె మండిపడ్డారు.



## ఘనంగా శ్రీశ్రీ జయంతి వేడుకలు

**జనగామ, మన చౌరాస్తా :** అభ్యుదయ కవితా పితామహుడు, మహాకవి శ్రీశ్రీ (శ్రీరంగం శ్రీనివాసరావు) జయంతి వేడుకలు జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. కవులు కళాకారుల ఐక్యవేదిక భాగస్వామ్య సంస్థలైన శ్రీశ్రీ కళావేదిక, యువ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ వేడుకల్లో శ్రీశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజంలోని అసమానతలపై తన కలంతో యుద్ధం ప్రకటించిన శ్రీశ్రీ రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు. "మరోప్రపంచం" పిలుపుతో తెలుగు కవిత్వానికి కొత్త నడక నేర్పిన మహాకవిని స్మరించుకోవడం గర్వకారణమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు లగిశెట్టి ప్రభాకర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జి.వై.గిరి ఫౌండేషన్ చైర్మన్ జి.కృష్ణ, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సోమనర్సింహాచారి, శ్రీశ్రీ కళావేదిక యువ కమిటీ అధ్యక్షుడు చిలుమోజు సాయికిరణ్, తెలంగాణ గౌడ రచయితల సంఘం గడ్డం మనోజ్ కుమార్, ఆర్.ఎస్.ఆర్ పౌండేషన్ రంగరాజు ప్రసాద్, టి.లక్ష్మణ్ గౌడ్, వ్యాఖ్యత డాక్టర్ వేముల సదానందం, మ్యాజిక్ ఆనంద్ పాల్గొన్నారు.

## 'భరోసా' సేవలపై అవగాహన సదస్సు

**జనగామ రూరల్, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పరిధిలోని శామీర్‌పేటలో నిర్వహించిన అంగన్వాడీ సెక్టార్ సమావేశంలో భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొని, మహిళలు, చిన్నారులకు అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భరోసా సిబ్బంది మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న గృహ హింస, శారీరక, మానసిక, ఆర్థిక మరియు లైంగిక వేధింపుల నివారణకు ప్రభుత్వం కల్పిస్తున్న రక్షణల గురించి వివరించారు. ముఖ్యంగా బాధిత మహిళలకు భరోసా కేంద్రం ద్వారా లభించే వ్యక్తిగత భద్రత మరియు సపోర్ట్ సిస్టం ప్రాధాన్యతను తెలియజేశారు.మహిళా మరియు శిశు భద్రత...మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలను అరికట్టడం మరియు చిన్నారుల రక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హెల్ప్ లైన్ నంబర్లు..ఆపదలో ఉన్నప్పుడు సంప్రదించాల్సిన అత్యవసర నంబర్ల గురించి అవగాహన కల్పించారు.100 పోలీస్ సహాయం కోసం,1098: బాలల రక్షణ (చైల్డ్ హెల్ప్ లైన్),181: మహిళా సహాయ కేంద్రం,1930: సైబర్ క్రైమ్ ఫిర్యాదుల కోసం,ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు మరియు భరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభే ప్రామాణికం

- ప్రతీ విద్యార్థిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- భవిష్యత్‌లో ఉన్నతమైన స్థానంలో నిలబడాలి
- తల్లిదండ్రుల కలలని నిజం చేయాలి
- మెరుగైన విద్య అందించాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థులకు ర్యాంకులు ముఖ్యం కాదని... ఎంత మేరకు నాణ్యమైన విద్య అందిస్తున్నాం.. విద్యార్థులు సబ్జెక్టుల మీద పట్టు సాధిస్తున్నారా లేదా అనేదే ముఖ్యమని... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. పదో తరగతి ఫలితాలు వచ్చిన నేపథ్యంలో ఎంఈవో, హెడ్ మాస్టర్లతో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో రివ్యూ నిర్వహించారు. ముందుగా పదో తరగతి విద్యార్థులను పరీక్షల కోసం.. ఏ విధం గా ప్రిపేర్ చేయించారనే అంశం మీద మండలాల వారీగా ఎంఈవోలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అలాగే ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులు వారు పరీక్షలకు ప్రిపేర్ అయిన విధానాన్ని వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఫలితాల్లో ర్యాంకులు ప్రామాణికం కాదని, పరీక్షల్లో ప్రతీ విద్యార్థి సాధించిన ప్రతిభనే ప్రామాణికమన్నారు. టెన్త్ 2026లో జిల్లా 97.66% ఉత్తీర్ణత శాతం సాధించడం ప్రశంసనీయం అని అభినందించారు. గుణాత్మక విద్య (Quality Education) పై మరింత శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. విద్యార్థుల్లో మినిమం లెర్నింగ్ లెవెల్స్ సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. రీడింగ్ & రైటింగ్ స్కిల్స్ పై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. ఇంగ్లీష్ రీడింగ్, నోట్ రైటింగ్ నైపుణ్యాలను అభివృద్ధి చేయాలన్నారు. బేసిక్ ఫండమెంటల్స్ బలపరచడం అత్యవసరమని అన్నారు. ఉపాధ్యాయులు పూర్తి స్థాయిలో సన్నద్ధతతో తరగతులకు హాజరు కావాలన్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి గ్రూపులుగా విభజించి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరానికి కార్యాచరణ విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే గుణాత్మక విద్యపై దృష్టి పెట్టాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరానికి 100 శాతం పాస్ లక్ష్యంతో హెడ్‌మాస్టర్లు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఫలితాల్లో మార్కులు సాధించిన టాప్ ఐదుగురు విద్యార్థులకు, అలాగే జడ్పీ, మాడల్, కేజీబీవీ స్కూల్ ల వారీగా టాప్ మార్కులు స్కోర్ సాధించిన విద్యార్థులను మెమెంటో, ప్రశంస పత్రంతో కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఏడీ శ్రీనివాస్, ఎంఈవోలు, అన్నీ పాఠశాల ల హెడ్ మాస్టర్లు పాల్గొన్నారు.







# అక్రిడిటేషన్ కార్డులు అందజేత

- అర్హులందరికీ కార్డులిస్తా.. మంత్రి పొంగులేటి

**నమస్తే జనగామ, హైదరాబాద్ :** జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కొత్త అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఎట్టకేలకు ప్రారంభమైంది. గురువారం హైదరాబాద్ హిమాయత్ నగర్‌లోని స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టులకు ఈ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని, ఇందులో ప్రభుత్వానికి ఎలాంటి రెండో ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ కార్డు పొందిన తర్వాత ఎవరైనా సంస్థ మారితే, ఆ సమాచారాన్ని అధికారులకు తెలియజేస్తే వారి కార్డులను తొలగించబోమని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అక్రిడిటేషన్ల సంఖ్య 32 వేల నుండి 35 వేల మధ్య ఉండేదని, తమ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జీవోల వల్ల సుమారు 46 వేల మందికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్డుల్లో 2500 మందికి క్లియరెన్స్ ఇచ్చామని, జిల్లా స్థాయి కార్డుల మంజూరుపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశామని చెప్పారు. రాబోయే 15 రోజుల్లో అర్హులందరికీ కార్డుల మంజూరు పూర్తి చేస్తామని మంత్రి ప్రకటించారు. కొత్త దరఖాస్తులకు ఒక గడువు నిర్ణయించాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఖచ్చితమైన సంఖ్య తెలిస్తే, దాని ఆధారంగా జర్నలిస్టుల కోసం మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు. పాత కార్డుల గడువు ముగియడంతో, యుద్ధ ప్రాతిపదికన కొత్త కార్డుల జారీని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# 3న చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ



**జనగామ, మన చౌరాస్తా :** ఒగ్గుకళా సామ్రాట్ డాక్టర్ చుక్కా సత్తయ్య 91వ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 03న జనగామ జిల్లా కేంద్రం హైదరాబాద్ రోడ్డుకు కళ్లెం కమాన్ వద్ద ఏర్పాటు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు బుధవారం జనగామ జిల్లా కురుమ సంఘం కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. కురుమ సంఘం జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి జాయ మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా కురుమ సంఘం అధ్యక్షుడు కంచె రాములు గారు, జనగామ జిల్లా బీసీ సంఘం చైర్మన్ సేవెల్లి సంపత్ హాజరయ్యారు. సమావేశానికి ముందుగా ప్రముఖులు డాక్టర్ చుక్కా సత్తయ్య విగ్రహ నిర్మాణ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు. ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకోబడిన కంచె రాములు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 3న ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న డాక్టర్ చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణ మహోత్సవానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సబండ జానపద కళాకారులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. జానపద కళా ప్రపంచానికి సత్తయ్య చేసిన సేవలు, కృషి ఎప్పటికీ మరువలేనివని అన్నారు. జిల్లా బీసీ సంఘం చైర్మన్ సేవెల్లి సంపత్ మాట్లాడుతూ ఒగ్గుకళను కేవలం ఒక వర్గానికి పరిమితమైన కళగా కాకుండా అంతర్జాతీయ వేదికలకు పరిచయం చేసిన ఘనత డాక్టర్ చుక్కా సత్తయ్యకే దక్కిందన్నారు. వేలాది మంది శిష్యులను తయారు చేసిన ఆది గురువు చుక్కా సత్తయ్య విగ్రహావిష్కరణను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఒగ్గుబీర్ల కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి వీరస్వామి, రాష్ట్ర గౌరవ సలహాదారులు చౌదరపల్లి రోశయ్య, జిల్లా బీసీ సంఘం నాయకులు మంగళంపల్లి రాజు, జిల్లా కురుమ సంఘం నాయకులు పాశం శ్రీశైలం, జనగామ కురుమ సంఘం పట్టణ కార్యదర్శి జూకంటి శ్రీశైలం పాల్గొన్నారు.



# జిల్లాలోని సరిపడా ఇంధన నిల్వలు

- క్యాన్లలో ఇంధన విక్రయం నిషేధం
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లాలోని అన్ని పెట్రోల్, డీజిల్ బంకుల వద్ద సరిపడా ఇంధన నిల్వలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పష్టం చేశారు. గురువారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరా పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పెట్రోల్ బంకుల్లో ఇండెంట్ విధానం, ఇంధన విక్రయాల వంటి అంశాలపై సమగ్రంగా చర్చించి, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఇంధన కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయిల్ కంపెనీల ద్వారా నిరంతరం సరఫరా జరుగుతోందని, బంకుల వద్ద నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్ సరఫరాలో పారదర్శకత ఉండేలా చర్యలు తీసుకోవాలని, కూపన్ల వినియోగాన్ని అమలు చేయాలని, ముఖ్యంగా రైతులకు అందించే 25 లీటర్ల ఇంధన పరిమితి (కల్టివేటర్లు & హార్వెస్టర్లకు) విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. స్టాక్ వివరాలు, రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని, అన్ని పెట్రోల్ బంకులు నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా పెట్రోల్ బంకుల వద్ద క్యాన్లలో ఇంధనం ఇవ్వకూడదన్నారు. దీనిని ప్రతి బంకు నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. సమీక్ష సమావేశంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, డీపీఓ అంబికా సోనీ, విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, డీఎం సీఎస్ హాథీరామ్, ఆర్టీఓ శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, తూనికలు, కొలతల శాఖ అధికారి ఝాన్సీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# అగధలో 'జోవిక'

ప్రముఖ సీనియర్ దర్శక నిర్మాత ఎమ్మెస్ రాజు ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న మిస్టికల్ డివైన్ థ్రిల్లర్ 'అగధ'. హారర్ జానర్‌లో రాబోతున్న ఈ చిత్రం నుంచి తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ వెలువడింది. ఈ సినిమా ద్వారా తమిళ నటి వనితా విజయ్ కుమార్ కుమార్తె, అలనాటి మంజుల మనవరాలు జోవిక విజయ్ కుమార్ టాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. చిత్రంలో ఆమె 'హరిణి' అనే పవర్‌ఫుల్ పాత్రను పోషిస్తుండగా, దీనికి సంబంధించిన అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో ఆమెను ఒక తీవ్రమైన శక్తిగా అభివర్ణించారు మేకర్స్. శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బాలుసు నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రావణ్ రెడ్డి 'సింహ'గా, కామాక్షి భాస్కర్ల 'మహాదేవి'గా నటిస్తుండగా, ఉల్కా గుప్తా, షిజు అబ్దుల్ రషీద్ వంటి తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం మరియు హిందీ భాషల్లో విడుదల కానున్న ఈ సినిమాకు సుమారు 45 నిమిషాల పాటు సాగే భారీ వీఎఫ్ఎక్స్ ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ చిత్రానికి రాకేష్ వెంకటాపురం సంగీతాన్ని అందిస్తుండగా, నాని చమిడిశెట్టి ఛాయాగ్రహణం, జునైద్ సిద్ధిఖీ ఎడిటింగ్ మరియు రాజీవ్ నాయర్ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**